





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

సోమవారం 26 మే 2025


# సూర్య వార్త కథనానికి స్పందన..

## రోడ్డంతా గుంతలే... పాలన అంతా మాటలే....

## రోడ్డుకి రంధ్రం పాలనకి పతనం...

### - ఎమ్మెల్యే సొంత నిధులతో ...ఇంద్రేశం రోడ్డు మరమ్మతులు చేపట్టారు

పటాన్ చేరు మేజర్ న్యూస్ : ఇంద్రేశం టు దౌల్తాబాద్ రహదారి పూర్తిస్థాయిలో మరమతుల కోసం త్వరలోనే నిధులు మంజూరు కానున్నాయని పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.. ఆదివారం ఇంద్రేశం చౌరస్తా వద్ద పూర్తిస్థాయిలో ధ్వంసమైన రహదారిని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. రహదారికి పూర్తి మోక్షం వచ్చేలా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.. వర్షాకాలంలో వాహనాలు వెళ్లేందుకు ప్రజలు నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్థానికులు ప్రజాప్రతినిధులు ఇటీవల





తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని ఆయన తెలిపారు.. వెంటనే ఆయన స్పందించి రవాణా రాకపోకలు ఇబ్బందులు కావడంతో ప్రమాదాల బారిన పడుతున్న గ్రామాల ప్రజలను చూసి ఓ ఆర్ ఆర్ రింగ్ రోడ్డు నుండి పెద్ద కన్జర్ల వరకు రోడ్డుని బాగు చేస్తానని తెలిపారు.. వెంటనే 20 లక్షల రూపాయల సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# ఆపరేషన్ సిందూర్ తిరంగ ర్యాలీ






మిగతా 8లో

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని సంజీవరావ్ పేట్ గ్రామనికి చెందిన రిటైర్డ్ డిఎస్పి ప్రేమ్ నూతన గృహప్రవేశం మరియు కుమారుడి నూతన వస్త్రాధారణ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల.సంజీవ రెడ్డి మరియు సోదరుడు డిసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ అనిత గుండెరావ్ పాటిల్ సంజీవ రెడ్డి కాశినాథ్ రాజు ప్రకాష్ పండరి బస్వారాజ్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా మహిళలు స్కై వారియర్స్ - మహిళా సాధికారతకు నాంది

## : సంగారెడ్డి జిల్లా మహిళల పై ప్రశంసలు

### డ్రోన్ దీదీ, కిసాన్ డ్రోన్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

సంగారెడ్డి మేజా న్యూస్ ప్రతినిధి : ఆదివారం నిర్వహించిన 122వ ఎపిసోడ్, మన్ కి బాత్ కార్యక్రమంలో భాగంగా డ్రోన్ దిధీ- కిసాన్ డ్రోన్ పై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా గ్రామీణ మహిళలు డ్రోన్ ద్వారా వ్యవసాయ పనులు చేపట్టి నూతన విప్లవానికి నాంది పాలికినారాని అన్నారు.

మహిళా సాధికారత నాంది అన్నారు. సంగారెడ్డి జిల్లా మహిళల పై ప్రశంసలు కురిపించారు. గ్రామీణ మహిళలు డ్రోన్ దీదీలుగా మారి వ్యవసాయంలో నూతన



విప్లవాన్ని తీసుకువస్తున్నారని, తెలంగాణాలోని సంగారెడ్డి మహిళలు అందుకు నిదర్శనమని నరేంద్రమోదీ అన్నారు. సంకల్పానికి సాంకేతిక పరిజ్ఞానం తోడైతే ఏదైనా సాధించవచ్చని నిరూపించారని అన్నారు. ఆ మహిళలు డ్రోన్ ల సహాయంతో 50 ఎకరాల విస్తీర్ణంలో మందుల పిచికారీ పనిని నిర్వహించరని,మహిళలు డ్రోన్ ఆపరేటర్లుగానే కాక స్కై వారియర్స్ గా గుర్తింపు పొందారని అభినందించారు. భారత ప్రధాని గౌరవ నరేంద్ర మోడీ ప్రశంసలతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అధికారులు, జిల్లా ప్రజల హర్షం వ్యక్తం చేశారు.



# కొండాపూర్ కు కాబోయే జెడ్ పి టి సి ఎవరు?

కొండాపూర్ మేజర్ న్యూస్:– త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలు జెడ్పిటిసి ఎంపీటీసీ పార్టీ గుర్తుపై ఉండడంతో ఇప్పటినుంచే అభ్యర్థులను ఆయా పార్టీలు సిద్ధం చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ గొల్లపల్లి కి చెందిన శ్రీకాంత్ రెడ్డిని అధిష్టానం ఇప్పటికే జెడ్పిటిసి అభ్యర్థిగా ప్రకటించింది అయినప్పటికీ భాస్కర్ రెడ్డి మల్లారెడ్డి. నరసింహారెడ్డి. శ్రీధర్ రెడ్డి. టికెట్ ఆశిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు స్థానిక సంస్థల రిజర్వేషన్ 10 సంవత్సరాలు ఒకే రిజర్వేషన్ ఉంటుందనే ఉద్దేశంతో కొండాపూర్ జెడ్పిటిసి జనరల్ ఉండడంతో శ్రీకాంత్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారు. కానీ ప్రభుత్వం మారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత సేమ్ రిజర్వేషన్లు ఉండవని ప్రభుత్వం ప్రకటించడంతో జడ్పిటిసి జనరల్ బిసి ఎస్సి ఏ రిజర్వేషన్ వస్తుందో అని తమకు కూడా అవకాశం వస్తుందని ఎస్సీ బీసీ నాయకులు పోటీకి సిద్ధమవుతున్నారు. బీసీ రిజర్వేషన్ వస్తే మారేపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్. గంగారం మాజీ ఉపసర్పంచ్ నర్సింలు. ఎస్సీ రిజర్వేషన్ వస్తే ప్రభుదాస్. హరిదాస్పూర్ మాజీ సర్పంచ్ నర్సింలు. ఎస్టీ రిజర్వేషన్ వస్తే మాజీ ఎంపీటీసీ కిషన్ నాయక్ జెడ్పిటిసి టికెట్ ఆశిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ నుండి పడమటి అనంత్ రెడ్డి జెడ్పిటిసి జెడ్పిటిసి టికెట్ ఆశిస్తున్న వారిలో ముందున్నారు ఇప్పటికే మండలంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ మండలంలో తనకంటూ ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నరు. గత ఎమ్మెల్యే ఎన్నికలలో అనంతసాగర్ మాజీ సర్పంచ్ ఇంద్రారెడ్డి కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ లోకి వచ్చారు. తనకు జెడ్పిటిసి టికెట్ ఇస్తామని అధిష్టానం మాట ఇస్తే పార్టీలోకి వచ్చానని తాను కూడా రేసులో ఉన్నట్లు సమాచారం. కోనాపూర్ మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి గోవర్ధన్ రెడ్డి. శ్రీధర్ రెడ్డి. బిసి రిజర్వేషన్ వస్తే పట్లోళ్ల మల్లేశం గిర్మాపూర్ రెండుసార్లు సర్పంచ్ పదవి చేపట్టి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు సన్నిహితునిగా పేరు ఉంది. కొండాపూర్ మాజీ సర్పంచ్ రుక్మొద్దీన్ గొల్లపల్లి మాజీ ఎంపిటిసి నగేష్ ముదిరాజ్. ఎస్సీ రిజర్వేషన్ వస్తే మాజీ వైస్ ఎంపీపీ రామచంద్రయ్య. సీనియర్ నాయకులు ప్రేమానందం. ఎస్టీ రిజర్వేషన్ వస్తే శివన్న గూడెం మాజీ సర్పంచ్ వినోద్ నాయక్. టికెట్ ఆశిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం

# లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎంపిటిసి పాండు

మునిపల్లి మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మునిపల్లి మండలం పెద్ద గోపులారం గ్రామానికీ చెందిన నేతి వీరన్నకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తాజా, మాజీ ఎంపీటీసీ బుర్కల పాండు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మన పల్లి మండలం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అలాగే అర్హులైన వారందరూ సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ కు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమరేశ్వర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ చారి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు మహేందర్ , సోషల్ మీడియా నాయకులు కృష్ణ తదితరులు ఉన్నారు.



# జిల్లా ఆఫీస్ బేరస్ సమావేశం




రామచంద్రపురంన్యూస్ :మే 25 ఆదివారం రోజున బిహెచ్ఎల్ టౌన్షిప్ లో ఏఐటీయూసీ యూనియన్ ఆఫీసులో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఈ సూబ్ గారు హాజరై మాట్లాడుతూ జులై 27 2025 ఆదివారము రోజున సంగారెడ్డిలో జరుగు ఏఐటియుసి 4వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ఆఫీసు బేరర్ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది జూన్ జూలై వరకు యూనియన్ల జనరల్ బాడీ సమావేశాలు మిగతా కార్మిక సంఘాల సభలు సమావేశాలు జిల్లా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నీరుడు సాయిలు ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ ఆధ్వర్యంలో జరుపుకో వాలని ఆయన తెలియజేశారు ఈ క్రమంలో జిల్లా ఇన్చార్జి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ గారు మాట్లాడుతూ 1920 నాటికి ముందే కార్మిక సంఘాలు యూనియన్లు అన్ని ఏర్పడ్డాయని గత ప్రభుత్వాలు వామపక్ష ట్రేడ్ యూనియన్ల జోలికి రాలేదని వామపక్ష పార్టీలకు సహకరించి యూనియన్లను నిర్మాణం చేసుకునే విధంగా సహకరించారే తప్ప వేరే విధంగా అలచివేత ధోరణిలకు పాల్పడలేదని గుర్తు చేశారు గత మూడుసార్లు మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను కార్మికులను యావత్ భారత దేశ జనాన్ని కార్మికుల్ని కష్టించకుండా నల్ల చట్టాలను తీసుకువచ్చి 44 చట్టాలను కుదించి 29కి కుదించి నాలుగు కోడలుగా తీసుకువచ్చి ఆదాని అంబానీ నల్ల కుబేరుల కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన ప్రభుత్వ పరిపాలన కొనసాగిస్తున్నాడని రాష్ట్ర అధ్యక్షులు జిల్లా ఇన్చార్జి ఎండి యూసుఫ్ గారు ఘాటుగా విమర్శించారు ఇకనైనా నరేంద్ర మోడీ ప్రభుత్వము కార్మికుల 44 చట్టాలను యధావిధిగా పునరుద్ధించాలని లేనియెడల నరేంద్ర మోడీ ప్రభుత్వం పైన నిరంతరం పోరాటం ఉధృతం చేసి బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు యొక్క సమావేశానికి హాజరైన కార్మిక సంఘం నాయకులు ఆఫీసు బేరర్స్ వెంకటరాజ్యం ఆనంద్ కుమార్ స లి ముఆంజనేయులు శివ శంకర్ రగునాద్ తదితరులు పాల్గొన్నారు.

## తక్కడపల్లిలో నల్ల పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన

## పాల్గొన్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్



మునిపల్లి మేజర్ న్యూస్: మునిపల్లి మండలం తక్కడపల్లిలో గ్రామంలో మాల పోచమ్మ ఆలయంలో ఆదివారం నాడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పి ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్ గ్రామస్తులు, స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కడపల్లి గ్రామంలో నూతనంగా నిర్వహించిన శ్రీ మాల పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న తనకు ఎంతో సంతోషంగా ఉ ందని సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ క్షేమంగా, సుఖ సంతోషాలతో, పాడి పంటలతో కలకాలం ఉండాలని సాయికుమార్ అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపులారం మాజీ సర్పంచ్ బాగయ్య, తక్కడపల్లి, ఖమ్మంపల్లి మాజీ ఉప సర్పంచులు సంగమేశ్వర్, తుడుం దుర్గయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆనంద్ నాయకులు , కలాల్ అంజయ్య, మానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం




పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల చెందిన 1981– 82 వ సంవత్సరం విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గత ఉపాధ్యాయులైన రంగారెడ్డి మనోహర్ సత్తయ్య లను ఘనంగా సన్మానించారు వారికి జ్ఞాపకాలు పూలమాలలు శాలువాలతో సన్మానించి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు 43 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట సమావేశం కావడంపై ఎంఈఓ వెంకటేశం సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సత్య కుమార్ పొట్టి ఉమాకాంత్ జ్ఞానేశ్వర్ గుల్గారి జనార్ధన్ గంపలి మొగులయ్య సత్యనారాయణ విజయ్ కుమార్ నాందేడ్ సాయిలు రామ్మోహన్ బాయికా రాములు ఆశల గారి ఎల్లయ్య శివ జ్యోతి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయండి

## మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్



మునిపల్లి మేజర్ న్యూస్: అకాల వర్షానికి జొన్నలు తడిసిపోయాయని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు మండలంలోని పోల్కంపల్లి గ్రామ శివారులో గల పి ఎస్ ఆర్ గార్డెన్లో స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జొన్నలు అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలకు వస్తే తేమ శాతం ఉందని సాకులు చెబుతున్నారని మండిపడ్డారు. అందుకు తడిసిన ధాన్యాన్ని కనుగొచ్చేది రైతులకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం





రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల నస్కల్ గ్రామానికి చెందిన చాకలి సత్యం(37) గుండె పోటు మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులతో సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, మృతుని కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు దుర్గయ్య,ఎల్లం యాదవ్, మైసయ్య, మల్లయ్య, మెట్టు లింగం, బాలయ్య, మంగలి నరసిం, మంగలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపి వైఖరి సరిగ్గా లేదు

## ఎస్. వీరయ్య సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు




కాప్రా, మేజర్ న్యూస్: అమెరికా చెబితే పాకిస్థాన్ పై భారత్ యుద్ధాన్ని ఆపి, భారతదేశాన్ని అమెరికాకు తాకట్టు పెట్టారని, మతోన్మాద బిజెపి పార్టీ వ్యవహరిస్తున్న వైఖరి సరైనది కాదని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య అన్నారు. ఆదివారం ఈసీఐఎల్ కార్యాలయంలో సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా విస్తృఎత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హజరైన ఎస్.వీరయ్య మాట్లాడుతూ..భారతదేశంలో బిజెపి మతోన్మాద పార్టీ వ్యవహరిస్తున్న వైఖరి సరైనది కాదని, భారత్.. పాకిస్తాన్ మధ్యలో జరిగిన యుద్ధంలో పాకిస్తాన్ దుండగులు మన దేశ ప్రజలపై కాల్పులు జరిపి చంపేశారు, మోడీ ప్రభుత్వం మాత్రం పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించినట్టే ప్రకటించి పాకిస్తాన్ పై యుద్ధం చేయకుండా.. అమెరికాతో చేతులు కలిపి.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధం ఆపివేయాలని ప్రకటన చేసేసరికి యుద్ధం ఆపేశారని, అంటే మన భారతదేశాన్ని అమెరికాకు తాకట్టు పెట్టినట్టే ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అమెరికా బడా పెట్టుబడిదారీ దేశం భారత్,పాకిస్తాన్ రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతుంటే నేనెలా బిజినెస్ చేసుకోవాలి అని ఆలోచించేదే అమెరికా అని విమర్శించారు. యుద్ధంలో ఎందరో ప్రజలు,ఆర్మీ అధికారులు మరణించారని, యుద్ధం ప్రారంభించేటప్పుడు అఖిలపక్షంతో సమావేశం ఏర్పాటు చేసి, యుద్ధం ముగింపు విషయం అఖిలపక్షానికి తెలవకుండానే ట్రంపు మాటలు విని యుద్ధ ముగించడం సిగ్గుచేటు అన్నారు. భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం కంటే భారతదేశంలో మత ఘర్షణలోని ఎక్కువమంది ప్రజలు చనిపోయారని తెలిపారు. అమెరికా, చైనాపై యుద్ధం ప్రకటిస్తే సోషలిస్టు దేశాలన్నీ ఒకటై అమెరికాపై యుద్ధం చేస్తారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ప్రజా, రైతు, కార్మిక కర్షక, మహిళల వ్యతిరేక ప్రభుత్వం అన్నారు, దేశంలో కులాల మధ్య ఘర్షణలు, మతాల మధ్య ఘర్షణలు భారతదేశంలో జరుగుతున్న ఈ అన్నిటికి కారణం బిజెపి మతోన్మాదమే అన్నారు. గతంలో భారత్ పాకిస్తాన్ మధ్యన యుద్ధాలు జరిగితే ఆ రెండు దేశాలే చర్చించుకుని యుద్ధం ముగించాయని, మూడో దేశం జోక్యం లేకుండానే మన స్వంత్రతను మనమే కాపాడుకున్నాము కానీ, ఈ సారి వచ్చిన యుద్ధాన్ని ఇప్పుడు భారతదేశాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటీవల జరిగిన సిపిఐ(ఎం) అఖిల భారత మహాసభల్లో పార్టీ బలం, బలహీనత గురించి చర్చించుకోవడం జరిగిందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం కుల మతాల మధ్యల ఘర్షణలు పెట్టి ప్రజలను విడగొడుతుందన్నారు. సిపిఎం పార్టీ పేద,బడుగు, బలహీన, ప్రజల,కార్మికులు,కర్షకులు రైతుల సమస్యలపై పోరాటాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, కోమటి రవి, అశోక్,జి, శ్రీనివాసులు, ఐ,రాజశేఖర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం,శ్రీనివాస్, వెంకట్రామయ్య, రాథోడ్ సంతోష్, ఎం శంకర్, ఎం.నరేష్, వెంకన్న, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు...

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ బావునగర్, గోపినగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పలు సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ రాగం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డంగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ ను తొలగించి క్రమబద్ధంగా అమర్చడానికి సంబంధిత ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ రాగం చెప్పారు. ఈ కార్యక్రమంలో బావునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్, మహేష్ చారి, వీరేందర్, జనార్దన్, చంద్రయ్య, శంకరయ్య, సైదులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కేశవ్ నగర్‌లో మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కేశవ్ నగర్ లో ఆదివారం మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను కలిసి వారు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు వినతి మేరకు ,గత పదిహేను రోజుల కిందట పవర్ బోర్ పాడై పోవడంతో వాటర్ వర్క్స్ డిపార్టుమెంటు అధికారులతో మాట్లాడి రిపేర్ చేయించారు. అక్కడ ఉన్న ప్రభుత్వ భూమిలో మహిళా సంఘాల ప్రతి నెల నిర్వహించుకునే సమైక్య మీటింగ్ కొరకు ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని స్థానిక మహిళలు కోరారు. ఈ సందర్భంగా కొన్ని చిన్న చిన్న సమస్యలను తెలియజేశారు. కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్,స్ట్రీట్ లైట్స్,డ్రైనేజీ లాంటి సమస్యలు వివరించా రు. దీనికి స్పందించిన జగదీష్ గౌడ్ మాట్లాడుతూ...స్థానికులు తనకు చెప్పిన సమస్య లను మల్కాజిగిరి మంత్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళి వారి సహకారంతో పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్, జనా ర్ధన్,బాలకృష్ణ,ప్రదీప్ గౌడ్,అమర్, యశోద, లత,విజయలక్ష్మి, జయమ్మ పద్మమ్మ, ఈశ్వ రమ్మ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపిన కేసీఆర్ : ఎమ్మెల్యే వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మత్స్యరంగం అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేసి, మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది కుటుంబాల్లో మాజీ సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ వెన్నెల గడ్డలోని ఎఫ్.సి.ఎస్ కన్వెన్షన్ నందు నిర్వహించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, జీడిమెట్ల శాఖ 5వ సర్వసభ్య సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చెరువులకు జీవం పోస్తూ మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఆర్థికాభివృద్ధిని అందించి, మత్స్య పారిశ్రామిక అభివృద్ధికి కృషిచేసిన గొప్ప నాయకుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అని అన్నారు. జీడిమెట్ల డివిజన్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఫిషరీస్ కో- అపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డిస్టిక్ ఫిషరీస్ ఆఫీసర్ సుకీర్తి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జీడిమెట్ల శాఖ అధ్యక్షులు చిలుకూరి కృష్ణ, ఉపాధ్యక్షురాలు చిలుకూరి యాదమ్మ, ప్రధాన కార్యదర్శి మద్దూరి వీరేష్, డైరెక్టర్లు తాళ్ల వెంకటేష్, మన్నె శంకర్, అరికల లక్ష్మణ్, మద్దూరి సత్తెమ్మ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డా. వీరభోగ వసంత రాయలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు బెల్లాపు దుర్గారావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ ఆధ్వర్యంలో బిసి ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో బిసి హక్కుల సాధనలో క్రియాశీలకంగా ఉన్న ప్రముఖ వైద్యులు, సామాజిక కార్యకర్త ఎల్బీనగర్ వాస్తవ్యులు డాక్టర్ వీరబోగ వసంత రాయలు ను తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తు అధికారికంగా నియామక ఉత్తర్వులు జారీ చేస్తు నియమక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కరుడు, రాష్ట్ర కోశాధికారి పసులులేటి కరుణాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాణా నగేష్‌సింగ్, సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ గోగుల స్వామి, ఎల్బీనగర్ నియోజకవర్గం సభ్యులు దీకొండ గోపాల్ మహేంద్ర, తదితర ప్రముఖులు పాల్గొని నూతనంగా నియమితులైన వీరబోగ వసంత రాయలుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బిసి సమాజాన్ని అన్ని రంగాలలో ఎదుగుదలకు దోహదపడేలా బిసి ఫెడరేషన్ కులాల సమితి కార్యాచరణ సాగుతుందన్నారు. నూతన నాయకత్వంలో బిసి ఫెడరేషన్ కులాల సమితి మరింత బలపడుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన ఉపాధ్యక్షులు డాక్టర్ వీరబోగ వసంత రాయలు మాట్లాడుతూ బడుగుల అభ్యున్నతి కోసం నేను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి తనను బిసి ఫెడరేషన్ కులాల సమితి ఉపాధ్యక్షులుగా నియమించినందుకు మరింత ఉత్సాహంతో బడుగుల ద5అభ్యున్నతి కోసం ముందుకు సాగుతుందన్నారు.

# త్రివిధ దళాలకు మద్దతుగా తిరంగా ర్యాలీ



జిన్నారం మేజర్ న్యూస్:ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన భారత సైన్యానికి మద్దతుగా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ సి.ఐ రవీందర్ రెడ్డి,వివిధ పార్టీల మున్సిపల్ నాయకుల ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను చేతబట్టి మున్సిపల్ వీధిలో భారీ ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై అంటూ త్రివిధ దళాలకు వందనం చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం సీనియర్ నాయకులు వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ... దాయాది పాకిస్తాన్ దుశ్చర్యలను భారతీయ వివిధ దళాలు సమర్థవంతంగా ఎదుర్కొని విజయం సాధించాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, గోపాలమ్మ, మున్సిపల్ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి, బిజెపి అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.

# న్యాయం కావాలి...మద్దతు ధరలుగా కావాలి

- భూమిని కోల్పోయిన రైతుకు మద్దతే బలం...
- మద్దతు ధరలతో మన రైతుకు సాయం చేద్దాం..
- సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి..



గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల కేంద్రంలోని సర్వే నంబర్ 109 లోని 157 ఎకరాల భూమిలో ఇండస్ట్రియల్ ఐటీ పార్కు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రైతుల నుండి భూములను స్వీకరిస్తుంది.. కాబట్టి రైతులకు సరైన మార్కెట్ వేల్యూ ప్రకారం మద్దతు ధర అందించాలి అని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు..

కుమార్ గౌడ్, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.... గుమ్మడిదల మండల కేంద్రంలోని రైతుల నుండి ప్రభుత్వం భూములను గుర్తించిందో ఆ భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ వ్యాల్యూ ప్రకారం పరిహారం అందించాలి అంటూ బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.. అంతేకాక మండల అవసరాల నిమిత్తం పాఠశాలలు కళాశాలలు ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు 50 ఎకరాల స్థలాన్ని ప్రత్యేకంగా కేటాయించాలని ఆయన సూచించారు..

ప్రభుత్వం ఆ భూములను స్వాధీనం చేసుకోవడంతో రైతుల జీవితం తలకిందులైతుంది.. కాబట్టి తన పొలం మీద పడ్డ మొదటి తడి వానను చూసి ఆనందించే రైతులు ఆ భూమి పైనే అతని ఆశలు ఉండి ఇప్పుడు భూములు కోల్పోతున్నాయి.. అంటే చాలా ఇబ్బందులకు గురవుతారు కాబట్టి సక్రమంగా సరైన ధరల ప్రకారం రైతులకు నష్టపరిహారం అందజేయాలని వేడుకున్నారు.. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి, బాలకృష్ణారెడ్డి, దేవేందర్ రెడ్డి ,ఆకుల సత్యనారాయణ, వాసుదేవ రెడ్డి ,భాస్కర్, సూర్యనారాయణ ,ఆంజనేయులు, చంద్ర రెడ్డి ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ధ్వజస్తంభ ప్రతిష్ఠ ప్రారంభోత్సవం

## : మాజీ మంత్రి హరీష్ రావుకు ఆహ్వాన పత్రిక

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్...... మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం,పునర్నిర్మాణంలో భాగంగా ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్థంభ ప్రతిష్ట ఘనంగా ప్రారంభించారు.ధ్వజస్తంభం ప్రతిష్టించడం ద్వారా ఆలయానికి పవిత్రత,శక్తి మరియు భక్తి వాతావరణం లభిస్తుంది.వేద పండితులు అన్నారు. కుటుంబ సమేతంగా హాజరై మహొూత్సవానికి మంగళ హారతులు కొబ్బరికాయలు కొట్టి





పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈనెల 30న శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట,కళ్యాణం మహొూత్సవం సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన గౌడ సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో మహిళలు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ పరిధిలోని బిబి పేట్ గ్రామనికి చెందిన బేగారి శోభా సీఎంఆర్ఎఫ్ చెక్కు 25000 రూపాయలు మరియు అంజి రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కు 20000 రూపాయల చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట న్యాయవాది సంగన్న ఎస్సీ సెల్ నాయకులు బండారి సాయిలు మాజీ ఎంపీపీ మల్లేశం సంగమేశ్వర సెట్, మాజీ సర్పంచ్ అంజయ్య మాజీ ఉప సర్పంచ్, సంగయ్య మాజీ ఎంపిటిసి రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు .



# పేదింటి బిడ్డలకు వెలుగునిచ్చిన ఎమ్మెల్యే

## – మానవత హృదయంతో సహాయం అందజేత



పటాన్ చేరు మేజర్ న్యూస్ : తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన వాటర్ వర్క్స్ ఉద్యోగి మాణిక్యం ఇటీవల మృతి చెందారు.. ఆయన కుమార్తె వివాహం నిశ్చయం కావడంతో. ఆదివారం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు పెళ్లి పత్రికను అందజేశారు.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వివాహానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించి గొప్ప మనసు చాటుకున్నారు..

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... వాటర్ వర్క్స్ ఉద్యోగి మాణిక్యం చనిపోవడం చాలా బాధాకరం- మాణిక్యంతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే మానవత హృదయంతో ఈ మంచి సాయం చేయడం సంతోషమని ఆయన తెలిపారు..

ఈ కార్యక్రమంలో కొల్లూరు మాజీ ఎంపిటిసి నర్సింలు, జిన్నారం మంద రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి



పాపన్నపేట మేజర్ న్యూస్: మేతకు వెళ్లిన పాడిగేదె ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. ఈ సంఘటన మండలంలోని కుర్తివాడ శివారులో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పుట్టి వెంకటేశం వ్యవసాయంతో పాటు పాడి గేదెల ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో రోజూ మాదిరిగానే ఆదివారం గేదెలను మేతకు తీసుకెళ్లగా గ్రామ శివారులోని ఓ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ కు గురై పాడి గేదె మృత్యువాత పడింది. విద్యుత్ అధికారులు మరియు గ్రామ పశువైద్యాధికారి అవారి రాకేష్ లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. విద్యుత్ అధికారులు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నాడు..

# పరామర్శ



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మానూర్ మండలం దుద్దుగొండ గ్రామనికి చెందిన పార్టీ నాయకులు ఓన్నాపురం సామెల్ కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆదివారం వారి స్వగృహనికి వెళ్లి వారి కుమారులు శ్రీను మహేష్ లను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అడ్డంగా ఉంటామని చెప్పిన శాసనసభ్యులు డా.పట్లోల సంజీవ రెడ్డి వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరి రాజు, తాజా మాజీ సర్పంచ్ లు అనిత గుండెరావ్ పాటిల్, బ్రహ్మానంద రెడ్డి న్యాయవాది సంగన్న నర్సంలు. నర్సిములు విష్ణువర్ధన్ రెడ్డీ మారుతీ రాత్నయ్య సతయ్య గ్రామ అంబేద్కర్ సంగం సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...జిల్లాలో అకాల వర్షాలు వల్ల తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చిన్న శంకరంపేట్ మండలం అంబుజిపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

అకాల వర్షాలు పడుతున్న కూడా

కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడవకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత తాసిల్దార్ ల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ప్రకృతి వైపరీత్యాల అకాల వర్షాలు వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచినా కూడా వడ్లు కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులకు భరోసా కల్పించారు.కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల అకౌంట్లో డబ్బులు వెన-ంవెంటనే జమ అయ్యే విధంగా చూస్తున్నామన్నారు. సన్న వడ్లకు బోనస్ కూడా అందుతుందన్నారు.ఆదివారం రోజు వరకు 2 లక్షల 60. వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, గత సంవత్సరం ఇదే సమయం ఇదే రోజు వరకు 2.30 లక్షల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు.గత సంవత్సరంతో పోలిస్తే 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికంగా మరియు త్వరగా కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు. అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకుని గడిచిన వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి 100 లారీలను సమకూర్చుకొని, ఈరోజు నుంచి సిద్దిపేట నుంచి మరో 50 లారీలను

సిద్ధం చేసుకుని మొత్తం 730 లారీల ద్వారా కొనుగోలు కేంద్రాల ధాన్యం తరలించడానికి అందుబాటులో ఉన్నాయని చెప్పారు.నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా120 సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, నెలాఖరు వరకు మిగిలిన కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.వర్షాలను దృష్టిలో పెట్టుకుని సిద్దిపేట జిల్లాకు 30 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.

జిల్లాలోని మొత్తం 498 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 120 ధాన్యం కొనుగోలు సెంటర్లు కొనుగోలు పూర్తి చేయడం జరిగింది.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటూ జిల్లాలో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట తాసిల్దార్ మన్నన్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు

## : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనుర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ బోరంచ గ్రామం నేను పుట్టి పెరిగిన గ్రామం నా విద్యాబ్యాసం కూడా ఇక్కడి నుండి



మొదలయ్యిందని వారు గుర్తుచేశారు బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడు వారు అణగారిన వర్గాల నుండి వచ్చినవారు అని వారికి వారి కష్టాలు అన్ని తెలుసని అందుకనే అణగారిన వర్గాల ప్రజల కోసం రాజ్యాగాన్ని రచించారని రిజర్వేషన్లు తెచ్చి ఎంతో మంది జీవితలో వెలుగులు నింపారని ఈ సందర్భంగా వారు అన్నారు అంబేద్కర్ ని స్పూర్తిగా తీసుకొని యువకులు ముందుకెళ్లాలని మంచి విద్య ఉపాధి అవకాశాలు పొందాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు ముఖ్యంగా మహిళలలు డిగ్రీ పూర్తి అయ్యే వరకు వారికి వివాహాలు చేయొద్దని వారి తల్లి తండ్రులు కూడా ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట రిటైర్ టీచర్ అనంతయ్య మాక్సుద్, దుర్గ ప్రసాద్ న్యాయవాది సంగన్న గుండు పాటిల్, గుర్రపు మచేందర్, మారుతి, దీపక్ రెడ్డి, అఖిలేశ్ రెడ్డి, మల్లప్ప, దిలీప్ రెడ్డి, శ్రీకాంత్ ఆనంద్ మరియు జై భీమ్ ఆర్మీ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ విజయవంతం : గజ్వేల్ మండల విద్యాధికారి ఎలగందుల కృష్ణ



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులందరికీ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎలగందుల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానంలో నేర్చుకున్న సామర్థ్యాలను పాఠశాలలో విద్యార్థులకు సక్రమంగా అందించే విధంగా ఈ శిక్షణ ఉంది అని తెలిపారు. వేసవి కాలంలో అయినా ప్రతి ఉపాధ్యాయుడు ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు చక్కగా ఆసక్తిగా కృత్యాల ద్వారా బోధించడం నేర్చుకోవడం జరిగింది. అదేవిధంగా మండల ఆర్పీలు ఓపికతో వారు అడిగిన ప్రశ్నలను, డౌట్ లకు చక్కగా సమాధానం ఇచ్చారు. శిక్షణ ముగింపు కార్యక్రమంలో శిక్షణార్థులైన ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఎన్నో నూతన అధ్యయనాల అంశాలను నేర్చుకున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ మదనాల శ్రీనివాస్, కనకరాజ్, వెంకటేశం, శ్యామల, ప్రవీణ్ చారి, సురేష్, లింగం, విద్యాసాగర్, 132 ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏడుపాయల లో భక్తుల సందడి



పాపన్నపేట మేజర్ న్యూస్:పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గా భవాని మాత ఆలయం ఆదివారం ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మంజీరా నది పాయలలో స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో అమ్మవారి దర్శనానికి కొంత సమయం పట్టింది.కొంత మంది భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి తలనీలాలుబోనాలు సమర్పించి వివిధ రూపాలలో తమ మొక్కులు చెల్లించుకున్నారు. డోలు వాయిద్యాలతో డప్పు చప్పుళ్ల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. కోరికలు తీర్చే తల్లిగా భావించి చల్లగా చూడు దుర్గమ్మ అంటూ భక్తులు వేడుకున్నారు ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండ ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ రవి కుమార్ ప్రతాపరెడ్డి శ్యామ్ బ్రహ్మాచారి తదితరులు ఏర్పాట్లు చేశారు పాపన్నపేట పోలీసులు బందోబస్తు నిర్వహించినారు.

## వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం వెంకటాపూర్ (ఆర్) గ్రామానికి చెందిన రాచపల్లి లక్ష్మీ - దుర్గయ్య ల మనుమరాలు శ్రావణి వివాహానికి ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా వధువు తల్లిదండ్రులు అంతగిరి రేణుక - కనకయ్య లు రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు పల్లి రాజు, ఎల్లం, సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ చొకమేళ 11వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని శ్రీ భగవత్ సత్య సాయి బాబా మందిరంలో నిర్వహిస్తున్న 11వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని వివిధ ప్రసాదాలను స్వీకరించి అనంతరం పండరీపూర్ అంబదాస్ మహారాజు ని దర్శించుకుని అన్నదానాన్ని ఏర్పాటు చేసిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుణ్ణపు మచ్చందర్ ఈ కార్యక్రమంలో వారి వెంట రాష్ట్ర మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతీ, కంగ్టి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారాం నాలుగో వార్డ్ బిఆర్ఎస్ వార్డ్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, ఎనిమిదవ వార్డ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులను తుకారాం, రామన్ రావు మహారాజ్ మారుతి నర్సింలు, దత్తు, మాణిక్, బీంసేన, పండరి శంకర్ అర్జున్, ఎక్నాథ్, నవీన్,దత్తు పటేల్, యాధుల్ తదితరులు పాల్గొన్నారు

# సందడిగా సాగిన బాల సాహిత్య సమ్మేళనం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమాజానికి ఉత్తమ పౌరులను అందించేందుకు బాలసాహిత్యం దోహద పడుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. శాంతా వసంత ట్రస్ట్ సౌజన్యంతో అబిడ్స్, తెలంగాణ సరస్వతి పరిషత్ ఆదివారం బాల సాహిత్య సమ్మేళనం నిర్వహించింది. సాహిత్యం పట్ల అభిరుచి కలిగించి వారి రచనలను వెలుగులోకి తెస్తున్న ఉపాధ్యాయులతో ఈ సమ్మేళనం సందడిగా సాగింది. పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన రోజంతా సాగిన సమ్మేళనంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 150 మంది ప్రతినిధులు, 65 మంది వక్తలు పాల్గొన్నారు . కాలానుగుణంగా బాలసాహిత్యంలో రావాల్సిన మార్పులపై తీవ్ర చర్చ జరిగింది. శాంతా వసంత ట్రస్ట్ చైర్మన్, పద్మభూషణ్ డాక్టర్ కే ఐ వరప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని బాలసాహిత్య రంగంలో సేవలందిస్తున్న రెండు రాష్ట్రాల బాల సాహితీవేత్తలు, ఉపాధ్యాయులను సత్కరించారు. రు. 2500 నగదు, శాలువా, జ్ఞాపకతో గౌరవించారు .పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య స్వాగతో ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్తలు గరిపెల్ల అశోక్ డాక్టర్ పత్తిపాక మోహన్, డాక్టర్ వి ఆర్ శర్మ, చొక్కావు వెంకటరమణ, డాక్టర్ దాసరి వెంకటరమణ, డాక్టర్ అమరవాది నీరజ, చంద్రశేఖర అజాద్ ,డీకే చదువుల బాబు తదితరులు పాల్గొన్నారు

# విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తొమ్మిదవ వార్షికోత్సవం

విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తొమ్మిదవ వార్షికోత్సవం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగింది.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వనాదుల వుప్పగిరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆకారవు శ్రీనివాస విశ్వకర్మ ; ప్రధాన కార్యదర్శి సోలేటి ప్రభాకరా చారి కార్యక్రమాన్ని సమన్వయము చేశారు.ఈ సందర్భముగా విశ్వనాదుల వుప్పగిరి రాసిన గండదీపం – కవిత్వ వుస్తకావిష్కరణ నిర్వహించారు.విశ్వకర్మ యుంగ్ లీడర్ అవార్డ్స ప్రధానం చేశారు.గండదీపం వుస్తకాన్ని ప్రముఖ కవి డా. అంబటి సురేంద్రరాజు ఆవిష్కరించారు.ప్రముఖ జర్నలిస్ట్ రమేష్ హజారే వుప్పగిరి కవిత్వాన్ని విశ్లేషించారు కే.కిరణ్ కుమార్ ఆచారి– ఏసీపీ క్రైమ్ బ్రాంచ్ ;కొండపి గణేష్ బాబు – డా. కే ఎన్ ఆర్ ఫౌండేషన్..అతిథులుగా పాల్గొన్నారుసామాజిక పద చిత్రాలతో వుప్పగిరి గండ దీపాన్ని వెలిగించాడని రమేష్ హజారే పేర్కొన్నారు.ఈ కవిత్వం సబ్బండ కులాల గుండె దీపమని అన్నారు.తెలంగాణ ప్రతిపల్లె కూడా కుల బంధాలు రక్త సంబంధాలు కంటే మానవ జీవన ఉత్పత్తి సంబంధాలే ఎక్కువ అని రమేష్ హజారే పేర్కొన్నారు.ఇదిపల్లె చుట్టూ ప్రజల చుట్టూ అల్లుకున్న కవిత్వమని అన్నారు.ఒక ఉత్పత్తి జీవన విధానం సంస్కృతి కవిత్వంగా వెలువడిందాని అన్నారు.వేల సంవత్సరాలుగూ వార సత్వంగా వస్తున్న జీవన్ తాత్వికత ఈ కచిత్వం లో ఉండన్నారుమన తెలంగాణ మలి ఉద్యమ పోరాటంలొ సకలజనులు చైతన్యమై పోరు సల్పారని ఇప్పుడు సాధించుకున్న హక్కులను కాపాడు కునేందుకు ఉద్యమించాలని రమేష్ హజారే



సందేశమిచ్చారు. సమాజానికి నాగరికత నేర్పింది విశ్వకర్మలేనని డా. అంబటి సురేంద్రరాజు అన్నారు.జీవిత అనుభవాలను కవి కవిత్వంగా రాసారని పేర్కొన్నారు.తెలువు సాహిత్యంలో ఆధునికంగా వింపిస్తున్న గొప్ప కవుల జాబితాలో వుప్పగిరి కూడా వారి సరసన నిలబడే గొప్ప కవిత్వాన్ని రాస్తున్నాడని ప్రశంసించారు.అబ్బురపరిచే మనం ఊహించలేని తాజా కొత్త కవిత్వాన్ని వుప్పగిరి రాస్తున్నాడని సురేంద్రరాజు తెలిపాడు. తెలంగాణ ఆస్తిత్వాన్ని సాంస్కృతిక సంపదను సామాజిక తాత్వికతను కవి పలికించాడని అన్నారు.సంక్లిష్ట ప్రస్తుత సందర్భంలో ఈ కవిత్వం కీలక మలుపని ఓ మైలు రాయి అని అన్నారు.వృత్తికులాల ఐక్యతకు ఈ కవిత్వం ప్రతీకగా నిలుస్తోందని అన్నారు.లైబ్రరీ లో ఈ వుస్తకం ఉండాలని ప్రతి ఒక్కరి చేతిలో ఈ వుస్తకం ఉండాలని ఈ కవిత్వం పై విస్తృత తంగా చర్చ జరగాలని అన్నారు

# మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా బిందయా జైస్వాల్ నియామకం






హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఖైరతాబాద్ డిస్టిక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉషాశ్రీ శ్రీకాంత్ గౌడ్ పలువురు మహిళా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి గా బిందియా జైస్వాల్ , కార్యనిర్వాహక కార్యదర్శి గా పూర్ణిమ, మరియు వైస్ ప్రెసిడెంట్ గా సుజాత ను నియమిస్తూ వారికి నియామక పత్రాలను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత మరియు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వే నెంబర్ 336లో రూములు నిర్మాణం

**● అధికారులు కబ్జా అని కూల్చారు..● అక్రమార్కులు దర్జాగా మళ్లీ కట్టారు..● ప్రభుత్వ భూమిని రక్షించాలని స్థానికుల ఫిర్యాదు ● పట్టించుకోని అధికారులు**

కూకట్‌పల్లి, మేజర్‌న్యూస్ : అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ భూములు హారతి కర్పూరంలా కరిగి పోతున్నాయి. ప్రభుత్వ భూమైనా, ప్రజాప్రయోజన స్థలమైనా కబ్జాదారులు వదలడం లేదు. కూకట్ పల్లి మండల పరిధిలోని సర్వే నెంబర్ 336లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారులు యథేచ్ఛగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణపై ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ఎన్నిసార్లు అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. గతకొన్ని రోజుల క్రితమే సర్వే నెంబర్ 336లలో ఉన్న ప్రభుత్వ భూమిని రక్షించాలని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. హైడ్రా, రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులతో దృష్టికి సైతం ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. కానీ అధికారుల్లో చలనం లేకపోగా, కబ్జాదారులు మరింత చెలరేగి పోతున్నారు. తాజాగా సర్వే నెంబర్ 336లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపడుతున్న



నిర్మాణం విషయాన్ని రెవెన్యూ అధికారులకి దృష్టికి వెళ్లారు. కానీ ఆదివారం రెవెన్యూ అధికారులు వచ్చి ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న రూమును కూల్చి వేసి వెళ్లారు. కూల్చిన చోటే రాత్రికి రాత్రి రూము నిర్మించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న రూమును నేలమట్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# మన్‌కీ బాత్...



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ ప్రోగ్రాం బీజేపీ తెలంగాణ సంస్థాగత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, పూర్వ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి నివాసం లో జరిగింది. మన్ కీ బాత్ లో ప్రధాని తెలంగాణ లోని సంగా రెడ్డి జిల్లా లో గల మహిళా రైతులు డ్రోన్ సహాయంతో వ్యవసాయం చేస్తున్నట్టుగా తెలిపిన విషయం పట్ల గీతామూర్తి హర్షం వ్యక్తం చేశారు. : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# గౌరవ డాక్టరేట్



కవి దొంతరబోయిన దైవాదీనం ముదిరాజ్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం జరిగింది.డా.దోమన చిన్నారావు వెల్ఫేర్ అసోసియేషన్ ఈ అవార్డును ప్రదానం చేసారు.ఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్కే రహమాన్(జీయస్టీ),ఆలపాటి,మోటూరి నారాయణ పాల్గొన్నారు.తనకు ఈ పురస్కారం రావడం పట్ల దొంతరబోయిన హర్షం వ్యక్తం చేసారు. తాను పలు కవితలను రాసానని, కొన్ని పుస్తకంగా తీసుకువచ్చానని, మరికొన్నిత్వరలో ముద్రణకు నోచుకుంటాయని దైవాదీనం తెలిపారు.**: ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## బాల సాహిత్యం ఇంగ్లీషులోకి అనువాదం కావాలి : మంతెన



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బాలసాహిత్యం మన తెలుగులో విరివిగా వస్తుందని కవి మంతెన దామోదరాచారి(ఆంగ్ల సాహిత్యం కవి) పేర్కొన్నారు. కానీ జాతీయంగా, అంతర్జాతీయంగా ఈ రచనలు పాఠకులకు అందాలంటే ఇంగ్లీషులోకి అనువాదం కావాలని సూచించారు. ఔత్సాహిక యువ రచయితలు తమ రచనలను ఇంగ్లీషులోకి అనువాదం కావాలంటే తనను సంప్రదించాలని సూచించారు.నేషినల్ బుక్ ట్రస్టు ఆఫ్ ఇండియా తెలుగు సంపదకులు పత్తిపాక మోహన్‌ను కలసి మంతెన ఈ సూచన చేసారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# నాచారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కాప్రా: (మేజర్ న్యూస్) నాచారం డివిజన్ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండ లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం రాఘవేంద్రనగర్ మసీదు రోడ్డు, చర్చ్ రోడ్డు మార్గాల్లో సుమారు రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాచారంలో ఇప్పటికే భూగర్భ డ్రయినేజీ సమస్యను పరిష్కరించామని, ఇప్పుడు రోడ్డుపనులను ప్రారంభించామన్నాన్నట్లు తెలిపారు.త్వరలోనే వీధి దీపాల మార్పు, పారిశుధ్య సదుపాయాల మెరుగుదలపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజలు గతకొంత కాలంగా ఎదురుచూస్తున్న రోడ్డు పనులకు శంకుస్థాపన జరగడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, వినీత్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మల్లేష్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, ప్రీతిరెడ్డి, యాదగిరి, రాజబాబు, రామ్ చందర్, గణేష్, సుగుణాకర్ రావు, అజ్మీరి శ్రీనివాస్, సంపత్ యాదవ్, జయరాజ్ ఒబేడ్ ఫెయిజ్, చంద్రశేఖర్, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 27న ఆటో ఆకలి కేకల మహాసభ

## ఇందిరా పార్కులో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం
## తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ మరియు డ్రైవర్స్ అసోసియేషన్ నేతల వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 27న ఇందిరా పార్క్, ధర్నా చౌక్ లో ఆటో డ్రైవర్లు, ఓనర్లు సంయుక్తంగా ఆటో ఆకలి కేకల మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ మరియు డ్రైవర్స్ అసోసియేషన్ నేతలు వెల్లడించారు. ఆదివారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ లు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ,ఏడాదికి రు .12 వేల ఆర్థిక సాయం ,ఆటో సామాజిక భద్రత, ఆటో నగర్ ల ఏర్పాటు వంటి హామీలను అమలు చేయాలని కోరారు. వీటి సాధనకై ఆటో డ్రైవర్లు గత 31 రోజులుగా 4150 కిలోమీటర్లు ఆటో రథయాత్రను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముగింపు యాత్రను ఈ నెల 27న ఆటో ఆకలి కేకల మహాసభతో ముగించనున్నట్లు పేర్కొన్నారు. కనుక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లు ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ టి యు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ హబీబ్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటేశ్వర్లు, టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షుడు లింగం, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ పుష్పాల, ఎంఏ సలీం, రామ్ రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఘనంగా టోస్ట్మాస్టర్స్ డిస్ట్రిక్ట్ 126 వార్షిక సదస్సు

హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ లో టోస్ట్మాస్టర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 126 వార్షిక సదస్సు జూబిలెన్స్ రెండు రోజుల పాటు ఈ ఎస్ సి ఐ కాలేజి లో జరగనుంది. ఈ సదస్సు భాషా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాల అభివృఎద్ధికి కేంద్రంగా నిలవనుంది. ఈ కార్యక్రమానికి రీజియన్ 8 ఇంటర్నేషనల్ డైరెక్టర్ టోస్ట్మాస్టర్ సుజిత్ సుకుమారన్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. 2017 ప్రపంచ ప్రసంగ పోటీ విజేత మను వాసుదేవన్ స్పీచ్ ఈ కార్యక్రమానికి హైలైట్ గా నిలిచింది. ప్రెస్ మీట్ లో భాగంగా సాయినాథ్ గుప్తా క్లబ్ గ్రోత్ డైరెక్టర్ టోస్ట్మాస్టర్స్ ఇంటర్నేషనల్ మాట్లాడుతూ, ప్రస్తుతం హైదరాబాద్ కు ఎంతో మంది గ్రామీణ యువత చదుకోవడానికి, జాబ్ కోసం వస్తూ ఉంటారు అలాంటి వారికి పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్, లీడర్షిప్ స్కిల్స్ నేర్పించడం లో టోస్ట్మాస్టర్స్ క్లబ్స్ ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. మీకు సమీపం లో ఉన్న టోస్ట్మాస్టర్ క్లబ్ లో ఫ్రీగా ప్రవేశం పొంది ఇలాంటి స్కిల్స్ మీ సొంతం చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమం లో భాగంగా స్పీచ్ పోటీలు నిర్వస్తున్నారు, ఇందులో ఇంటర్నేషనల్ స్పీచ్, హ్యూమరస్ స్పీచ్, తాత్కాలిక స్పీచ్ లాంటి ప్రసంగ విశ్లేషణ విభాగాల్లో పోటీలు జరగుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గఢ్, నాగపూర్ ప్రాంతాలను కవర్ చేస్తూ, డిస్ట్రిక్ట్ 126 విద్యా,కార్పొరేట్ కమ్యూనిటీ క్లబ్ల ద్వారా వేలాదిమంది సభ్యులకు ప్రసంగ నైపుణ్యాల అభివృఎద్ధికి మార్గదర్శిగా



వ్యవహరిస్తోంది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 126 నుండి మయూరి అస్సుదాని, సాయి నాథ్ గుప్తా తో పాటు దేశ వ్యాప్తంగా ఎంతో మంది ఔత్సాహికులు హాజరయ్యారు. టోస్ట్మాస్టర్స్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా 143 దేశాల్లో 17,000కి పైగా క్లబ్లతో విస్తరించి ఉంది. 18 సంవత్సరాల పైబడి ఉన్న ఎవరైనా సభ్యత్వం పొందవచ్చు.

# ప్రజల మనసులను గెలిచిన ప్రధాని మోడీ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మన్ కి బాత్ కార్యక్రమం ద్వారా 122 సార్లు దేశ ప్రజలతో నేరుగా మాట్లాడి ప్రజల మనసులను గెలిచిన మహా మనిషిగా ప్రధాని మోడీని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి అభివర్ణించారు. ఈ మేరకు ఆదివారం హిమాయత్ నగర్ డివిజన్లో ని మధులిక అపార్ట్మెంట్లో ముఖ్య నాయకులు, బూతు స్థాయి అధ్యక్షులు, కార్యకర్తలతో కలిసి ప్రధాని మోడీ ప్రసంగాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి సిర్పూర్ కాగజ్ నగర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ.. ప్రపంచానికి గురువుగా మారిన ప్రధాని మోడీ నిర్ణయాలు చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అన్ని రంగాల్లో దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే మూడో స్థానానికి చేర్చేందుకు అవిశ్రాంతంగా జరువుతున్న కృఎషి జగద్విదితమని కొనియాడారు. వికసిత్ భారత్ -2047 లక్ష్యంతో గ్రామాలు ,నగరాలు, మహిళల వికాసమే ధ్యేయంగా ముందుకు పోతున్న మహనీయుడు ప్రధాని మోడీ అని స్పష్టం చేశారు. అనం తరం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ.. అప్రతిహతంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీ ప్రసంగాలు అమోఘమని అన్నారు. ఆపరేషన్ సింధూరం పాక్ ను కోలుకోలేని దెబ్బకి తీశామని తెలిపారు. మోడీ అడుగుజాడల్లో నడిచేందుకు అందరం సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షురాలు గూడెంపు మాధవి, అధికార ప్రతినిధి ఎన్ వి సుభాష్ మాజీ డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్ నరహరి కవిత పద్మజ నవీన్ వాణి ముదిరాజ్ శ్రీనివాసు ముదిరాజ్ నర్సింగ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత పుష్కరాల కోసం! : జీవనది

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కాళేశ్వరం పవిత్ర సరస్వతి నది పుష్కరాల్లో ఉమర్ అలీషా రూరల్ డవలప్ ట్రస్ట్, జీవనది ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమం ప్లాస్టిక్ నదిలో వేయ్యవద్దని నిత్యవసరాల్లో కూడా ప్లాస్టిక్ వాడవద్దని భక్తులకు, యాత్రికులకు అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత బ్యాగ్లు ఉచిత పంపిణి చేసిన జీవనది ఫౌండేషన్ టిం కార్యక్రమం లో జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇంటి లక్ష్మి దుర్గ, వాణి, రఘు ప్రియ, అంజలి, శివాని రెడ్డి, శ్రీలత, శ్రీహిత, మల్లికార్జున్, మణేమ్మ పాల్గొన్నారు.





## తిరుమలనగర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ కాలనీ లో ఆదివారం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ కాలనీవాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు, కాలనీలో రోడ్డు సమస్య పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.., రోడ్డు సమస్య పరిష్కరానికి చర్యలు తీసు కుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నర్సింగరావు, బాబురావు, రంగయ్య, మాధవన్, పండరి, రాము, లక్ష్మి, మనోహర్, రత్నం, భాను, హాఫిజ్, నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధితో నిరుపేదలకు ఆర్థిక భరోసా : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సీఎం సహాయ నిధితో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులను పంపిణి చేశారు. ముప్పిడి సంమాయ్యా కు రూ. 60,000, బొట్టు లతకు రూ. 60,000, గౌరబోయిన రాజమ్మ కు రూ. 28,500లకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఎఢ సంకల్పమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృఎద్ధి చెందుతున్నాయని అన్నారు. అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి




శ్రీబాలాజీ ఫౌండేషన్ ఆర్ట్ ,గ్లోబల్‌సర్వీస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మహానటుడు జయంతి వేడుకలు త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు. ముదిపట్ల విశ్వనాథ్ శాస్త్రవేత్త,సమాజసేవకురాలు పీవీపీ అంజనీకుమారి అతిథులుగా హాజరయ్యారు.గాయకుడు హనుమంతరావుకు ఎన్టీఆర్ పురస్కారం ప్రదానం చేసారు. వెంకటలక్ష్మి, వెంకట్రావు, జగదీశ్,సుబ్రహ్మణ్యం,లక్ష్మీగోపాల్-గాయనీ గాయకులు పాల్గొన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగల్ గిద్ద మండల కేంద్రంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మూడవ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆదివారం హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు





మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ నర్సప్ప, మాజీ ఎంపిటిసి నందు పటేల్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు దన్ను పటేల్, శ్రీధర్ పటేల్, దిగంబర్ రమేష్, వైజ్యానాథ్, రాము, ధనరాజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు .

## కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్




నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీ కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదలను స్వీకరించి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని అమ్మవారిని కోరుకున్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ ఈ కార్యక్రమంలో వారి వెంట నాలుగో వార్డ్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, ఎనిమిదవ వార్డ్ బిహరిస్ నాయకులు తుకారం, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పరశురాం రెడ్డి, శ్రీనివాస్ సాగర్, రమేష్ బాబు, జీవన్, సాయిలు అంజయ్య నారాయణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారి పరీక్ష ప్రశాంతం : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





సంగారెడ్డి మెజార్ న్యూస్...ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ తార డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పాలన అధికారి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ ( రెవిన్యూ ) మాధురి తో కలిసి పరిశీలించారు.పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ తార డిగ్రీ, కళాశాలలో గ్రామ పాలన అధికారి పరీక్షలు పగడబ్బందిగా నిర్వహించినట్టు తెలిపారు. పరీక్ష ప్రశాంతం గా ముగిందన్నారు.మొత్తం అభ్యర్థులు 265 గాను 250 మంది పరీక్షకు హాజరు కాగా 15 మంది



అభ్యర్థులు గైర్ హాజరైనట్లు తెలిపారు.అభ్యర్థులు పరీక్ష రాసేందుకు అన్ని విధాలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు. పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రత ఏర్పాటు చేశారని చెప్పారు.మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా గ్రామ పరిపాలన అధికారి పరీక్ష పగడ్బందీగా నిర్వహించినట్టు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంగటన జరగకుండా ప్రశాంతంగా పరీక్ష ముగిసిందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పట్టణంలో జై భీమ్ జై సమ్మిదాన్ జై బాపు కార్యక్రమం

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు పట్టణంలోని 22,23,24,25,10,11,12 వార్డులలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఆయన ఆశయాన్ని పరిరక్షించాలని ఆలోచనతో ఏఐసీసీ ఆదేశాల మేరకు టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచన మేరకు జై భీమ్ జై సమ్మిదాన్ జై బాపు కార్యక్రమం వార్డుల వారిగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు



మునిపల్లిసత్యనారాయణ,మాజీ కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న శంకర్ గౌడ్, పృథ్వీరాజ్, గుండు రవి, అరుణ్ కుమార్, రాయపాడు రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కోడూరి శరత్ చంద్ర, బిట్ల ప్రేమ్, రాఘవేందర్, జావేద్, రహమత్, హర్షత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ తిరంగ ర్యాలీ

రామచంద్రపురం మేజర్ న్యూస్ భారతి తెలంగాణ ప్రాంతం నిర్వహించిన విక్టరీ ర్యాలీ ఈరోజు ఆదివారం ఉదయం 7:00 నుండి 8:00 గంటల వరకు








బిహెచ్ఇఎల్ హైదరాబాద్ సమీపంలో జరిగింది. ఈ ర్యాలీని అధ్యక్షులు క్రీడ భారతి తెలంగాణ ప్రాంతం శ్రీ డి. సతీష్ గౌడ్ నిర్వహించారు. మరియు క్రీడ భారతి 250 మంది సభ్యులు మరియు మద్దతుదారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మా గౌరవనీయ అతిథులు హాజరై మమ్మల్ని సత్కరించారు: శ్రీ పి. శ్రీనివాస్ జీ, రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్, శ్రీ వి. శ్రీనివాస్ జీ, రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్, శ్రీ రఘునందన్ జీ, రిటైర్డ్ ఎయిర్ ఫోర్స్ & ఎన్సిసి ఇన్స్ట్రక్టర్ వారి స్ఫూర్తిదాయకమైన ఉనికి ఈ కార్యక్రమానికి అపారమైన విలువను జోడించింది మరియు హాజరైన వారందరిలో దేశభక్తి స్ఫూర్తిని పెంచింది. ర్యాలీని గొప్పగా విజయవంతం చేసినందుకు క్రీడ భారతి పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని రిటైర్డ్ డి.ఎస్పి ప్రేమ్ కుమార్ నూతన గృహప్రవేశ కార్యక్రమం అలాగే వారి కుమారుల నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు